**United International Journal of Multidisciplinary Research**
ISSN: 3048-6726 (UIJMR) Impact Factor: 6.934 (SJIF)
An International Peer-Reviewed and Refereed Multidisciplinary Journal
www.uijmr.in Vol-3, Special Issue-II ,2026

# భారత దేశం - చరిత్ర-సాహిత్యం

**1. డా. ఎస్ .సుజాత**
తెలుగు అధ్యాపకురాలు, GDC రామచంద్రపురం
**2. డా. కె. శ్రీదేవి**
తెలుగు అధ్యాపకురాలు, GDC రామచంద్రపురం

గడిచిన కాలంతో మానవుని చర్యల అధ్యయనమే చరిత్ర (History). చరిత్రకు కావ్యానికి భేదం వుంది. జరిగినవి జరిగినట్లు కాలక్రమాను గుణంగా చెప్పేది చరిత్ర. చరిత్ర లోకంలో జరిగిన సత్యవిషయాల్ని మాత్రమ మాత్రమే చేప్పుతుంది. చరిత్రలో చరిత్రకారుని యొక్క స్వంత విషయాలు. చెప్పుకోవాడానికి ఎలాంటి అవకాశం వుండదు. చరిత్ర విషయ ప్రధానమైంది. ఆయా కాలాల్లో వున్న రాజుల్ని, పరిపాలనా విధానాన్ని గూర్చి చరిత్ర వివరిస్తుంది. జరిగింది ఏవిషయాలనప్పటికే చరిత్రలో నిరాగాంటంగ చరిత్రకారుడు చెబుతాడు. వివిధవృత్తాంతాల్ని తన ఇష్టం వచ్చినట్ల చెప్పడం కుదరదు. యుధార్థానే చరిత్రకారుడు వివరిస్తాడు. చరిత్ర కాలనియమితమైంది.

**జంబూ ద్వీప ప్రస్తావన :** భారత దేశానికి జంబూ ద్వీపమనే పేరు వుంది . సూర్యారాయాంధ్ర నిఘంటువు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తరపున ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమి, హైదరాబాదు వారి విశిష్ట ప్రచురణ. ఇది ఎనిమిది సంపుటములు కలిగిన ఒక పెద్ద నిఘంటువు. తెలుగు భాషలో ఇప్పటికీ ఇదే నిండైన నిఘంటువు ఇదే. ఇందులో దాదాపు ఒక లక్షా పదివేల మాటలున్నా యి. దీని మొదటి నాలుగు సంపుటాలుపిఠాపురం రాజావారు స్వర్గీయ రావు వేంకట కుమార మహీపతి సూర్యారావు బహద్దరుగారి అండదండలతో, సంపూర్ణ ఆర్థిక సహకారములతో, స్వర్గీయ జయంతి రామయ్య పంతులు గారి పర్యవేక్షణలో సిద్ధమై 1939 సంవత్సరములో కాకినాడ ఆంధ్ర సాహిత్య పరిషత్తు పక్షాన ప్రకటితమైనది.

'జంబువులు 'జాంబవంతుని సంతానం అని ఆర్య చరిత్రకారులు తెలిపారు కానీ నిఘంటువులో క్రింది విధంగా వుంది.

శ్రీ సూర్యరాయాంధ్ర నిఘంటువు (తృతీయ సంపుటము)

జంబువు : నేరేడు చెట్టు, నేరేడుదీవి, జంబూనది, జమ్మేరు.

జంబాలము : అడుసు, పాచి, ఒకవిధమగు నాచు

జంబాలిని: అడుసుగల నది

United International Journal of Multidisciplinary Research
ISSN: 3048-6726 (UIJMR) Impact Factor: 6.934 (SJIF)
An International Peer-Reviewed and Refereed Multidisciplinary Journal
www.uijmr.in Vol-3, Special Issue-II ,2026

జంబుమాలిక: వివాహము

జంబూద్వీపము : భూమి యందలి సప్త ద్వీపములలో ఒకటి

జంబూనది : జంబూద్వీపమందలి ఒకనది. దాని పేరు 'జమ్మేరు'

శబ్దరత్నాకరము (పేజి నెం.415)

జంబువు : నేరేడు పండు

నేరేడు చెట్టు

నేరేడు దీవి

నెరపేరు

జాంబవము : నేరేడుపండు, బంగారము

జాంబూ నదము : బంగారు, ఉమ్మెత్త

పై రెండు నిఘంటువుల ప్రకారం, సారాన్ని స్థూలంగా చూచినచో, మనకు కొన్ని విషయములు బోధపడతాయి. జంబువులు : వీరు ఆది భారతీయులు, అనాదిజాతులు, మూలవాసులు, కాని నేడు ఆంధ్రప్రదేశ్, పాండిచ్చేరి, తమిళనాడు, కర్ణాటక మొదలైన రాష్ట్రాలలో అంటరాని వారిగా బ్రతుకుతున్నారు. వీరు ఆదిమజాతులు పరిపాలకులు, ఆయొక్క రూపాలు, చిహ్నాల కొనసాగింపుగా నేటి అంటరాని జాతులైన "జంబువులు" ఆదిమ వాసులైన "జంబువుల'' వారసులే! అనేది గమనించాలి.

**సంస్కృతి - చరిత్ర :** ఒక జాతి యొక్క చరిత్ర తెలుసుకోవాలంటే ఆ జాతి సంస్కృతి తెలియాలి . చరిత్రలో భాగమే సంస్కృతి, సంస్కృతిలో అంతర్భాగమే, భాష, చరిత్రలేని జాతికి సంస్కృతి ఉండడానికి వీల్లేదు. అయితే సంస్కృతి చరిత్రను సంపన్నం చేస్తుంది. రాజకీయ, ఆర్థిక,సామాజిక పరిస్థితులన్నీ కలిసి సంస్కృతిని నిర్మిస్తాయి. చరిత్ర సంస్కృతికి జీవగర్ర కాగా సంస్కృతి చరిత్రను సజీవం చేస్తుంది. సంస్కృతిలేని చరిత్ర ఒట్టి పిప్పిలాంటిది. చరిత్ర ఆరంభం నుండి సంస్కృతి అందులో ఒక భాగంగా ఉంటూనే చరిత్రలో పాటు పెంపొందుతూ వచ్చింది.

**సాహిత్యం- చరిత్ర :** శాతవహనుల కాలం నాటి జీవిత విధానం తెలుసుకోవడానికి ఆనాటి గాథాసప్తశతీ ముఖ్య ఆధారం .గాథా సప్తశతి ఏడువందల శృంగార గాథలున్న ప్రాకృత కావ్యం. దీన్ని హాలచక్రవర్తి

సంపుటీకరించినాడు. అందులో గ్రామీణుల కుటుంబ రహస్యాలెన్నో ఉన్నాయి. సమష్టి కుటుంబ పద్ధతి ఆనాడు అమలులో ఉండేది. స్త్రీ పురుషులు పొలాల్లో స్వేచ్ఛగా పనులు చేసుకునేవారు. పురుషులు పెద్ద పెద్ద తలపాగాలు ధరించేవాళ్ళు. స్త్రీలకు కోకలంటే మక్కువ ఎక్కువ.

విజయనగర సామ్రాజ్య కాలంనాటి జనుల ఆచార వ్యవహారాలు, కళలు, మతం మొదలైనవి శ్రీ కృష్ణదేవరాయల 'ఆముక్తమాల్యద', తాళ్ళపాక చిన్నప్ప ' పరమయోగి విలాసం' మొదలైన కావ్యాల మూలంగా తెలుస్తున్నాయి. ఉత్సవాలు, జాతరలు, తెనాలి రామకృష్ణుని 'పాండురంగ మాహాత్మ్యము', ధూర్జటి 'శ్రీకాళహస్తి మాహాత్మ్యము' మొదలైన వాటిలో వర్ణించబడ్డాయి. సారంగు తమ్మయ్య 'వైజయంతీ విలాసము', కదరీపతి 'శుక సప్తతి' క్రీ.శ. 17వ శతాబ్దినాటి తెలుగు సంస్కృతి చరిత్రకు ఎక్కువగా ఉపయోగపడుతున్నాయి. తెలుగు శతకాలవల్ల, అయ్యలరాజు నారాయణామాత్యుని "హంసవింశతి' వల్ల క్రీ.శ. 18,19 శతాబ్దులనాటి సంస్కృతి చరిత్ర తెలుసుకోవచ్చు. మొత్తానికి ప్రాచీనాంధ్ర కావ్య ప్రబంధాల్లో నాగరక సంస్కృతే ఎక్కువగా ప్రతిబింబించి ఉంది.

**ముగింపు :** చరిత్ర భవిష్యత్ సమాజ పరిణామానికి పునాది కావాలి. పరస్పరం సంఘర్షించిన శక్తులలో చరిత్ర పుడితే, ఆ సంఘర్షించిన శక్తులేమిటో తెలుసుకోవాలి. సంఘర్షణ కారణాలు గ్రహించాలి. దాన్ని బట్టి భవిష్యత్ చరిత్రకు బంగారు బాటలు వేసుకోవాలి.చరిత్ర విశాలమైన పరిధి కలది. సంస్కృతిని, భాషను, సాహిత్యాన్ని, రాజ్యం-దానిలోని భాగాల్ని, అన్నిటినీ తన విస్తృత పరిధిలో అది ఇముడ్చుకుంటుంది. అన్ని శాస్త్రాలూ, తాత్విక భావనలూ, కళలూ-ఒకటేమిటి - సమస్త మానవ శ్రమను, ప్రయత్నాలనూ ప్రతిబింబిస్తుంది.

భాషకు చరిత్ర ఉన్నట్లే, భాష ద్వారా తెలిసే సాహిత్యానికీ, సంస్కృతికీ చరిత్ర లుంటాయి. భాష, సాహిత్యం, సంస్కృతి వీటి మధ్య పరస్పర సంబంధాలు, అన్యోన్య ప్రభావాలు ఉంటాయి.సామాజిక అంతర్గత సంబంధాలను వివరించేదే చరిత్ర. చరిత్ర సమస్త మానవశ్రమనూ, ప్రయత్నాలనూ ప్రతిబింబిస్తుంది.

ఆధార గ్రంథాలు :

1.అంటరాని జాతుల చరిత్ర - బోనిగల రామారావు

2. తెలుగు సాహిత్య చరిత్ర - ముదిగంటి సుజాతా రెడ్డి

**United International Journal of Multidisciplinary Research**
ISSN: 3048-6726 (UIJMR) Impact Factor: 6.934 (SJIF)
An International Peer-Reviewed and Refereed Multidisciplinary Journal
www.uijmr.in Vol-3, Special Issue-II ,2026

3. తెలుగు సాహిత్య చరిత్ర - వెలమల సిమన్న

4. తెలుగు భాషా సాహిత్య సంస్కృతుల చరిత్ర - డా. బి ఆర్ .అంబేద్కర్ విశ్వ విద్యాలయం